ప్రజాశక్తి
శనివారం 8 ఫిబ్రవరి 2025
8 పేజీలు





ప్రకాశం బాపట్ల







శాస్త్రీయ మార్గంలో 'రాక్‌వెల్ స్కూల్' విద్యార్థులు

ప్రజాశక్తి-మార్టూరు

మార్టూరు పట్టణ సమీపంలో బోడపాడు రోడ్డులోని రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు శాస్త్రీయంగా అభివృద్ధి చెందేలా యాజమాన్యం చర్యలు చేపట్టింది. ఆ పాఠశాల విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానం కోసం దర్శిలోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ జి రమేష్, శాస్త్రవేత్తలు టి వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ టి మానస తదితరులు వ్యవసాయ పద్ధతుల గురించి అవగాహన కల్పించారు. ఆధునికతలు, మట్టి పరీక్షలు, సమర్థవంతమైన సాగు విధానాలు, నీటిని సద్వినియోగం చేయడం వటి పద్ధతుల గురించి ఆచరణాత్మక అవగాహన కల్పించారు. విద్యార్థులు ఈ సందర్శనలో ఉత్సాహంగా పాల్గొన్నారు. రాబోవు తరానికి వ్యవసాయం అంటే ఏమిటో తెలియకుండాపోయే రోజుల్లో విద్యార్థులకు వ్యవసాయ సాగు విధానాలపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించేందుకు శ్రీకారం చుట్టిన రాక్‌వెల్ స్కూల్ చైర్మన్ వెన్నా పోలిరెడ్డి, డైరెక్టర్లు వెన్నా నాగార్జునరెడ్డి, సింధూలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎ నవీన్‌కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



కృషి విజ్ఞాన్ కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు


ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్లు అందచేస్తున్న మద్దిశెట్టి శ్రీధర్

పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో డిబేట్

ప్రజాశక్తి-టంగుటూరు: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో బిటెక్ రెండో సంవత్సరం మూడో సంవత్సరం, నాలుగో సంవత్సరం విద్యార్థినులతో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాలేజీ సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ముఖ్యఅతిథి, కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జీవీకే మూర్తి మాట్లాడారు. వైష్ణవి నటరాజన్, బి విజయ, ఈసీఈ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలంలోని ఈతముక్కల, బీరంగుంట సబ్ స్టేషన్‌లో నిర్వహణ నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ పి చంద్రకాంత్ తెలిపారు. అందువల్ల ఈతముక్కల, బీరంగుంట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఈతముక్కల, సంకువాని గుంట, బీరంగుంట, ఆలూరు, గాదెపాలెం గ్రామాలలోని విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

కొండపి: కొండపి సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కరెంటు ఏఈ జి హర్షిత్ తెలిపారు. కొండపి సబ్‌స్టేషన్ పరిధిలోని కొండపి పట్టణం, పెరిదేపి, నెన్నూరుపాడు, ఇల్లవర, కట్టవారిపాలెం, జల్లపాలెం, పెదకండ్లగుంట, తాటాకుల పాలెం, చినకండ్లగుంట, దాసిరెడ్డిపాలెం, మిట్టపాలెం, అనకర్లపూడి, రెగ్గలగడ పాలెం, ముప్పరాజుపాలెం, పోలిరెడ్డిపాలెం, మూగచింతల గ్రామాలకు నేడు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు కరెంట్ నిలిపి వేయబడుతుందని వినియోగదారులు గమనించాలని కోరారు.

మద్దిపాడు: సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ఏఈ చెన్నారెడ్డి తెలిపారు. మద్దిపాడు, గ్రోత్ సెంటర్, దొడ్డవరం గ్రామాలలోని సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పెద్దదోర్నాలలో టూరిజం హబ్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల


పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

పెద్దదోర్నాలలో టూరిజం హబ్ ఏర్పాటు చేయాలని పెద్దదోర్నాల మండల టిడిపి నాయకులు టూరిజం శాఖ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీని కోరారు. శుక్రవారం ఒంగోలులోని నూకసాని బాలాజీ కార్యాలయం లో వీరంతా ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దదోర్నాల మండలంలోని వెలుగొండ ప్రాజెక్టు వద్ద టూరిజం హబ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రాంతం శ్రీశైలానికి సమీపంలో ఉండడం తో లక్షలాది మంది భక్తులు పెద్దదోర్నాల గుండానే శ్రీశైలానికి రాకపోకలు సాగిస్తుం టారని చెప్పారు. ఈ నేపథ్యంలో టూరిజం హబ్‌ను ఏర్పాటు చేస్తే మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వంతో చర్చించి సమస్యను పరిష్కరిస్తానన్నారు. అలాగే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో కలిసి దోర్నాల మండలం లోని సమస్యలు తెలిపి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు షేక్ మాబు, లాయర్ కాశయ్య, దొడ్డా శేషాద్రి, సుబ్బారెడ్డి, వెంగలరెడ్డి, చంటి, కాశిరెడ్డి, శ్రీనివాస యాదవ్, మల్లారెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

ప్రజాశక్తి-కొండపి


మాజీ సీఎం జగన్‌ను కలిసిన దాకా పిచ్చిరెడ్డి

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దాకా పిచ్చిరెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు యామవరపు వీరవసంతరావు, పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షులు షేక్ వన్నూరు, కల్చరల్ వింగ్ అధ్యక్షులు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, ఇంటలెక్చువల్స్ ఫోరం అధ్యక్షులు భువనగిరి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఈ అవకాశం కల్పించిన వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, మాజీ మంత్రి, పిఏసి సభ్యులు, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.

రైతుల సంక్షేమమే ఎపిజిబి లక్ష్యం: ఆర్‌ఎం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రైతాంగాన్ని ప్రోత్సహించేందుకు తమ బ్యాంకు కృషి చేస్తున్నట్లు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సయ్యద్ యూసిఫ్ అలీ, సీనియర్ మేనేజర్ డి తవుర్యా నాయక్ తెలిపారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక శాతం వడ్డీ చెల్లిస్తున్నట్లు వివరించారు. వారు సంయుక్తంగా మీడియాతో మాట్లాడుతూ కనిష్టంగా 1000 రూపాయల నుంచి గరిష్టంగా కోటి రూపాయలు వరకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసుకునే అవకాశం తమ బ్యాంకు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో అత్యధిక వడ్డీ ఇచ్చే బ్యాంక్‌గా గుర్తింపు పొందినట్లు వారు పేర్కొన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 45 రోజుల వరకు 4 శాతం, 90 రోజులకు 5.25 శాతం, 179 రోజులకు 5.5 శాతం, 270 రోజులకు 6.20 శాతం, సంవత్సరానికి 7.10 శాతం, మూడేళ్లకు 7.15 శాతం వడ్డీ లభిస్తుందని తెలిపారు. ప్రగతి కుబేర పథకం కింద 444 రోజులు ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై అత్యధికంగా 7.50 శాతం వడ్డీ చెల్లిస్తామన్నారు. మహిళలకు అయితే 7.55 శాతం వడ్డీ వస్తుందని తెలిపారు. ఈ సదుపాయాన్ని ఖాతాదారులు ఉపయోగించుకోవాలని వారు కోరారు.


తవుర్యానాయక్


సయ్యద్ యూసఫ్ అలీ

ఎన్ఆర్ఈలకు అదనపు వడ్డీ..

నాన్ రెసిడెన్షియల్ ఎక్స్‌టర్నల్ ఖాతాదారులకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక శాతం వడ్డీ ఇస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కోటి రూపాయల్లోపు ఫిక్స్డ్ డిపాజిట్‌పై ఏడాదికి 7.10 శాతం, ఏడాది పైబడి మూడేళ్ల వరకు 7.15 శాతం వడ్డీ చెల్లిస్తామన్నారు. షరతులు కనుగుణంగా రుణ సదుపాయం కూడా కల్పిస్తామని వారు తెలిపారు.

ఖాతాదారులకు అన్ని రకాల రుణ సదుపాయం

బ్యాంకు ఖాతాదారులకు అన్ని రకాల రుణ సదుపాయం కల్పిస్తామని వారు తెలిపారు. ప్రభుత్వం అమలుపరిచే పలు స్కీములతో పాటు, వ్యక్తిగత రుణాలు కూడా ఇస్తామన్నారు. మోటార్ సైకిళ్ళు, కార్లు, ట్రాక్టర్లు, లారీలు, వంటి వాహనాల మోటార్ వాహనాల కొనుగోలుకు కూడా షరతులను అనుసరించి రుణాలు అందిస్తామని వారు తెలిపారు. వ్యవసాయ పనిముట్లు కూడా రుణాలు అందిస్తామని తెలిపారు. గోల్డ్ లోన్స్‌తో పాటు వ్యవసాయ రుణాలు, వివిధ పరిశ్రమలు ఏర్పాటుకు, స్వయం ఉపాధి కల్పనకు, వ్యాపార అభివృద్ధికి రుణాలు అందిస్తామని వారు తెలిపారు. ముఖ్యంగా రైతాంగ ప్రయోజనం కోసం తమ బ్యాంకు కట్టుబడి ఉందని, వ్యవసాయం ప్రోత్సహించేందుకు విస్తృతంగా రుణాలు అందజేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా దక్షిణ ఆంధ్రలో అనంతపురం, కడప,కర్నూలు,నెల్లూరు,ప్రకాశం జిల్లాల పరిధిలో మాత్రమే రుణాలు మంజూరు చేస్తామన్నారు. ఈ ప్రాంత రైతుల సంక్షేమమే బ్యాంకు లక్ష్యంగా కృషి సాగిస్తున్నామన్నారు ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసేందుకు ఆసక్తిగా ఉన్నవారు తమ బ్యాంకుల్లో సంప్రదించాలని కోరారు.

వర్మ వచ్చారు..

(మొదటిపేజీ తరువాయి)

వేశారు.

వైసిపి నేతల సంఘీభావం

ఒంగోలుకు రామ్‌గోపాల్‌వర్మ వస్తున్నందున ఆయనకు అండగా ఉండాలని వైసిపి అధిష్టానం నిర్ణయించింది. అధినేత జగన్ సూచన మేరకు పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, దర్శి ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, ఒంగోలు ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు, కనిగిరి ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ తదితరులు వెల్లంపల్లి వద్ద ఓ హోటల్ వద్ద ఆయనకు సంఘీభావం తెలిపారు. రామ్‌గోపాల్‌వర్మతో చెవిరెడ్డి భాస్కరరెడ్డి కాసేపు ముచ్చటించారు. పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చినట్లు సమాచారం. జిల్లా నేతలు కూడా రామ్‌గోపాల్ వర్మకు అండగా ఉంటామని చెప్పారు. అనంతరం రామ్‌గోపాల్‌వర్మ ఒంగోలుకు బయలుదేరి వచ్చారు.

రఘురామకృష్ణంరాజు కేసులో..

ఇక డిప్యూటీ స్పీకర్, అప్పటి ఎంపీ రఘురామకృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఉన్న గుంటూరు జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ పద్మావతి కూడా శుక్రవారం నాడు జిల్లా ఎస్పీ దామోదర్ ఎదుట విచారణకు హాజరయ్యారు. రఘురామకృష్ణంరాజును కస్టోడియల్ టార్చర్ తర్వాత ఆయన్ను వైద్యపరీక్షల నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. రఘురామ కృష్ణంరాజుపై ఎటువంటి టార్చర్ జరగలేదని సూపరింటెండెంట్ సర్టిఫికెట్ ఇవ్వడం అప్పట్లో దుమారం రేగింది. కేంద్రం జోక్యంతో రఘురామకృష్ణంరాజును తర్వాత ఆర్మీ హాస్పిటల్‌కు పంపగా అక్కడ పరీక్షల్లో టార్చర్ జరిగినట్లు తేలింది. కాళ్లలో వాపులు గుర్తించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రఘురామకృష్ణంరాజు వైఎస్ జగన్‌తో పాటు సిఐడి అధికారులు, జీజీహెచ్ సూపరింటెండెంట్‌పై ఫిర్యాదు చేయగా వరుసగా విచారణలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే ఈ కేసులో సిఐడి మాజీ అధికారి విజయపాల్, తులసీబాబును విచారించి అరెస్టు చేశారు. ఇప్పుడు పద్మావతిని విచారిస్తున్నారు. అయితే ఈమెకు హైకోర్టులో ఊరట లభించింది. ఈ రెండు కేసుల విచారణలో జిల్లా పోలీసులు హడావుడిగా ఉన్నారు. గత ప్రభుత్వంలో ప్రతీకార కేసులుగా ఉన్నందున వీటిపై రాజకీయవర్గాల్లోనూ చర్చ సాగుతోంది.

కొనసాగుతున్న విగ్రహాల రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమే కొట్టామని, ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే మాలకొండయ్యతో శంకుస్థాపన చేయిస్తామన్నారు. విగ్రహం ఎత్తు విషయంలో టిడిపి వారికి అపోహలు ఉన్న క్రమంలో వారి అభిమతం మేరకు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఒక వేళ తాను ఎన్‌టిఆర్ విగ్రహం పెట్టడంలో మీకేమైనా అభ్యంతరాలు ఉంటే ఎమ్మెల్యేనే భాధ్యత తీసుకొని విగ్రహం పెట్టాలని కోరామన్నారు. రోడ్డు డివైడర్‌లో విగ్రహం పెట్టడం నిబంధనలకు వ్యతిరేకమయితే సదరు రోడ్డులో ఉన్న అన్ని విగ్రహాలను తొలగించాల్సి ఉంటుందన్నారు. ఆ విగ్రహాలు అన్నీ ఉండి ఈ విగ్రహం పెట్టడం కుదరదంటే తాను విగ్రహం పెట్టేది ఖాయమన్నారు. పట్టణంలో ఉన్న ఏ విగ్రహానికీ ప్రభుత్వ అనుమతులు లేవన్నారు. కౌన్సిల్ తీర్మానంతోనే అన్ని విగ్రహాలు పెట్టారన్నారు. పట్టణంలో ఉన్న విగ్రహాలన్నీ అనధికారికంగా పెట్టినవేనన్నారు. తాను ఎన్‌టిఆర్ విగ్రహం పెట్టాలనుకున్న ఆలోచన వెనుక బాపట్ల ఎంపి టి కృష్ణప్రసాద్ ప్రోద్బలం ఉందని ఆరోపణలు చేసినవారు తమ పిల్లలతో వచ్చి గుడిలో ప్రమాణం చేయాలన్నారు. తాను కూడా తన పిల్లలతో వచ్చి ప్రమాణం చేస్తానని డాక్టర్ పాలేటి చెప్పారు. సమావేశంలో చీరాల ఆర్‌డివో చంద్రశేఖర్ నాయుడు, తహశీల్దార్ గోపీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ సత్తార్, వన్‌టౌన్ సిఐ శ్రీనివాసరావు, టిపిఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు

ప్రజాశక్తి-కొండపి

బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు గడువును ఈ నెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు ఎంపీడీవో రామాంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 30వ తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. అర్హత కలిగిన లబ్ధిదారులు దగ్గరలోని సచివాలయంలో సందర్శించి రేషన్ కార్డ్, ఆధార్, బ్యాంక్ అకౌంట్, పాస్‌బుక్ వివరాలతో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్‌ను సంప్రదించాలని కోరారు.

ప్రజాశక్తి
శనివారం 8 ఫిబ్రవరి 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

కేంద్ర మంత్రులతో 'స్వామి' భేటీ

- రాష్ట్రానికి రావాల్సిన నిధులివ్వాలని
- కోరిన మంత్రి డోలా



కేంద్ర మంత్రితో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు విడుదల చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, సచివాలయ శాఖల మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి కేంద్ర మంత్రులను కోరారు. శుక్రవారం నాడు ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయ మరియు సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్, సహాయ మంత్రి రామ్‌దాస్ అథవాలేతో మంత్రి స్వామి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిఎం అజయ్ ఆదర్శ గ్రామ్ స్కీం కింద రాష్ట్రంలో ఎంపిక చేసిన 526 గ్రామాలకు రూ.110 కోట్లు విడుదల చేయాలని కోరారు. 75 సాంఘిక సంక్షేమ నూతన వసతి గృహాల నిర్మాణానికి రూ.245 కోట్లు, పిఎం అజయ్ కింద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.193 కోట్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పరిహారం నిధులు రూ.95.84 కోట్లు విడుదల చేయాలని విన్నవించారు. వికలాంగ విద్యార్థుల కోసం ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో మూడు హాస్టల్స్ నిర్మించాలని, 23 ఏళ్ల దాటిన వికలాంగులకు వసతి గృహాల్లో ఉండేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని కేంద్ర మంత్రులను కోరారు. వీటన్నింటికీ వారు సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌కు తమవంతు సహాయసహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలిపారు.

తాగునీటికి ఇబ్బందులు రానీయొద్దు..

వేసవి దృష్ట్యా కలెక్టరేట్‌లో కాల్‌సెంటర్ ఏర్పాటు

మెయిన్ 9లో



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

వర్మ వచ్చారు..



రూరల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన రామ్‌గోపాల్‌వర్మ

- ఎట్టకేలకు విచారణకు హాజరైన సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ
- 'సోషల్‌మీడియా' కేసులో పలు ప్రశ్నలు వేసిన రూరల్ సిఐ శ్రీకాంత్
- ఆర్జీవీకి సంఘీభావం తెలిపిన వైసిపి ముఖ్యనేతలు
- మరోవైపు గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ పద్మావతిని విచారించిన ఎస్పీ

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సిఎం చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోల మార్ఫింగ్ చేసి.. వారిని కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టు చేసిన కేసులో సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ ఎట్టకేలకు శుక్రవారం నాడు విచారణ నిమిత్తం ఒంగోలుకు వచ్చారు. ఒంగోలు రూరల్ పోలీసు స్టేషన్‌కు రాగా ఆయన్ను బందోబస్తు మధ్య పోలీసులు లోపలకు తీసుకుపోయారు. ఆయన వెంట ఏర్పాటు చేసుకున్న లాయర్ కూడా ఉన్నారు. రూరల్ సిఐ శ్రీకాంత్ విచారణ చేపట్టారు. మధ్యాహ్నం 12 గంటలకు ఎస్పీ కార్యాలయం సమీపంలో ఉన్న రూరల్ స్టేషన్‌కు వచ్చిన ఆయన్ను సాయంత్రం వరకూ విచారిస్తూనే ఉన్నారు. గతంలో సోషల్‌మీడియాలో చంద్రబాబు, లోకేష్, పవన్‌లపై దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ పలు రకాలుగా పోస్టులు పెట్టారన్నది అభియోగం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక పలువురు తెలుగుదేశం కార్యకర్తలు రామ్‌గోపాల్‌వర్మపై పిర్యాదులు చేశారు. వీటి ఆధారంగా పోలీసులు కేసులు నమోదు చేశారు. మద్దిపాడు పోలీసుస్టేషన్ లోనూ ఫిర్యాదు రాగా దానిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇటీవల హైదరాబాద్ వెళ్లి రామ్‌గోపాల్‌వర్మకు నోటీసులు ఇచ్చారు. తర్వాత ఆయన పోలీసులకు అందుబాటులో లేకుండా పోయారు. హైదరాబాద్‌లో ఫామ్‌హౌస్‌లో దాక్కున్నట్లు కూడా ప్రచారం సాగింది. జిల్లా పోలీసులు హైదరాబాదు వెళ్లి రామ్‌గోపాల్‌వర్మ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆయన ఇంటి వద్ద నిఘా కూడా పెట్టారు. అయితే కోర్టును ఆశ్రయించిన వర్మ బెయిల్ పొందారు. వెంటనే బయటకు వచ్చి మీడియాతో మాట్లాడారు. తర్వాత కోర్టు ఆయనకు బెయిల్ ఇవ్వడంతో పాటు విచారణకు సహకరించాలని సూచించింది. ఈ నేపథ్యంలో మళ్లీ పోలీసులు రామ్‌గోపాల్‌వర్మకు విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చారు. బెయిల్‌పై ఉన్నందున అరెస్టు భయం లేదు. దీంతో ఆయన శుక్రవారం నాడు విచారణ కోసం ఒంగోలు వచ్చి రూరల్ పోలీసుల ఎదుట హాజరయ్యారు. సిఐ శ్రీకాంత్ ఆయన్ను మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకూ విచారణ చేశారు. పలు ప్రశ్నలు ▶ 2లో



రామ్‌గోపాల్‌వర్మతో మాట్లాడుతున్న బూచేపల్లి, చెవిరెడ్డి

కొనసాగుతున్న విగ్రహాల రాజకీయం

- ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించిన జేసీ
- రెండు గ్రూపులతో మాట్లాడిన జాయింట్ కలెక్టర్
- ప్రభుత్వ నిబంధనల మేరకు అందరూ వ్యవహరించాలని ఆదేశం



రెండు గ్రూపులతో సమావేశమైన జేసీ ప్రఖర్‌జైన్

ప్రజాశక్తి-చీరాల

చీరాలలో మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు విగ్రహ ఏర్పాటు విషయమై ఏర్పడిన వివాదం కొన సాగుతోంది. విగ్రహం ఏర్పాటు విషయంలో తలెత్తిన వివాదం నేపథ్యంలో కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళికి ఫిర్యాదు చేశారు. ఈ విషయం గురించి విచారణ జరిపి వాస్తవ పరిస్థితులను పరిశీలించేందు కోసం జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ శుక్రవారం చీరాల వచ్చి పట్టణంలో డాక్టర్ పాలేటి రామారావు, టిడిపి మద్దతు కౌన్సిలర్లు ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించిన ప్రదేశాలను పరిశీలించారు. అనంతరం చీరాల ఆర్‌డివో కార్యాలయంలో అధికారులు, ఇరుపక్షాల నేతలు, కౌన్సిలర్లతో భేటీ అయి వారి వాదనలు విన్నారు. డాక్టర్ పాలేటి, మున్సిపల్ ఇన్‌ఛార్జీ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, కౌన్సిలర్లు మించాల సాంబశివరావు, పొత్తూరి సుబ్బయ్య, సత్యానందం, టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శీను, తేజ తదితరులు ఈ సమావేశంలో పాల్గొని తమ వాదనలు వినిపించారు.

సమావేశం అనంతరం జేసీ ప్రఖర్‌జైన్ మాట్లాడుతూ పట్టణంలో ఎన్‌టిఆర్ విగ్రహం ఏర్పాటులో ప్రభుత్వ నియమనిబంధనల మేరకు అందరూ వ్యవహరించాలన్నారు. ఈ నెల 1న మున్సిపల్ కౌన్సిల్‌లో చేసిన తీర్మానంలో స్పష్టత లేనందున మరలా కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి నిబంధనల మేరకు తీర్మానం చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ రూల్ ప్రొసీజర్‌ను ఫాలో అవ్వాలన్నారు. ఈ విషయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చీరాల ప్రశాంతంగా ఉందని, ఎలాంటి అలజడులకూ తావు లేకుండా అందరూ సహకరించాలన్నారు.

సమావేశంలో పాల్గొన్న పాలేటి రామారావు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జెసి, కౌన్సిలర్ల ముందు ప్రస్తావించిన అంశాల గురించి వివరించారు. పట్టణంలో ఎన్‌టిఆర్ విగ్రహాన్ని తాను స్వంతంగా పెట్టాలనుకున్నట్లు చెప్పారు. గత సోమవారం ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటులో భాగంగా కొబ్బరికాయ ▶ 2లో

పిడిఎఫ్ నేత లక్ష్మణరావును గెలిపించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందర్

ప్రజాశక్తి-కొల్లూరు

కార్మిక, ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడే పిడిఎఫ్ నేత కెఎస్. లక్ష్మణరావును కృష్ణ,గుంటూరు జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందర్ కోరారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో కార్మిక వర్గ సమస్యలు – పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఎలక్షన్ అనే ఎజెండాపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి.సుధాకర్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ముజుందర్ మాట్లాడుతూ 2007 నుంచి పిడిఎఫ్ పేరుతో రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,



మాట్లాడుతున్న సిహెచ్.మజుందర్

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, రైతులు, వివిధ ప్రజా సంఘాల సమస్యలపై శాసనమండలిలో తమ గళం వినిపించిన వ్యక్తి లక్ష్మణరావు అని తెలిపారు. ఇప్పుడున్న రాజకీయ పరిస్థితుల్లో ప్రజా ఉద్యమాలు, విద్యార్థి, యువజన, రైతు, ప్రజా సమస్యలపై శాసన మండలిలో గొంతుక వినిపించాలంటే పిడిఎఫ్ నేత లక్ష్మణరావును గెలిపించుకోవాలన్నారు. పిడిఎఫ్ అభ్యర్థి గెలుపు కోసం అందరూ సమిష్టిగా కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ప్రజా సంఘాల నేతలు టి.కష్ణమోహన్, ఎ. వెంకటరామయ్య ,టి.సురేష్ ,బి.సుబ్బారావు, సత్యనారాయణ, పి.నాగమల్లేశ్వరరావు ,పి.మనోజ్ కుమార్ పాల్గొన్నారు

నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయాలి

రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు

ప్రజాశక్తి - పంగులూరు

రైతులు సాగు చేసిన నల్ల పొగాకును వెంటనే కొనుగోలు చేయాలని రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు కోరారు. నల్లబర్లీ పొగాకు సాగు చేసిన రైతులు ఆందోళనలో ఉన్నట్లు తెలిపారు. కోరిశపాడు పొగాకు గోడౌన్‌లో నిర్వహిస్తున్న ప్రాసెసింగ్ విధానాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో బర్లీ పొగాకును రైతులు సాగు చేసినట్లు తెలిపారు. అందులో సుమారు 60 వేల ఎకరాల్లో నల్లబర్లీ పొగాకు సాగు చేశారన్నారు. ప్రైవేట్ కంపెనీల ప్రోత్సాహంతోనే రైతులు నల్ల బర్లీ, తెల్ల బర్లీ పొగాకును సాగు చేసినట్లు చెప్పారు. తెల్లబర్లీ పొగాకును కొంటున్న ప్రైవేట్ కంపెనీలు నల్లబర్లీ పొగాకు


పొగాకు ప్రాసెస్‌ను పరిశీలిస్తున్న నాయకులు


ఊసే ఎత్తట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కంపెనీల మాట నమ్మి రైతులు లక్షలాది రూపాయల పెట్టుబడి పెట్టి నల్ల బర్లీ పొగాకు సాగు చేసినట్లు తెలిపారు. ఇప్పుడు ఆ పొగాకును వ్యాపారులు కొంటారో లేదో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. కంపెనీ సిబ్బందిని నల్ల బర్లీ పొగాకు ఎప్పుడు కొంటారని అంటే ఈ నెల 26 నుంచి అని కొంతమంది, మార్చిలో కొంటామని కొంతమంది చెబుతున్నట్లు రామారావు అన్నారు. తెల్లబర్లీ పొగాకుతో పాటు, నల్లబర్లీ పొగాకు కూడా వచ్చిందని, కొనటం ఆలస్యం అయితే నిలువ చేసుకునే అవకాశం లేదని రైతులు ఆందోళన చెబుతున్నారని రామారావు తెలిపారు. పొగాకును ఎక్కడా దాచిపెట్టాలో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేట్ కంపెనీలు తక్షణమే నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెల్లబర్లీ పొగాకుకు గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం ధరలు బాగా తగ్గించినట్లు తెలిపారు. ఇలాగైతే రైతులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు.

పేదల ఆరోగ్యానికి 'సహాయనిధి' భరోసా : మంత్రి

ప్రజాశక్తి - అద్దంకి

ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు ఆరోగ్య భరోసా కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయనిధి నుంచి మంజూరైన నిధులకు బాధితులకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం అందజేశారు. చిలకలూరిపేటలోని మంత్రి నివాసం వద్ద మొత్తం 49 మంది లబ్ధిదారులకు రూ. 57,47,975 విలువైన చెక్కులు అందజేశారు. అదేవిధంగా వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఏరుగురికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ. 19,66,862 ఎల్ఒసి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, చుండూరి మురళి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : ఇసుకదర్శి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందజేశారు.మొత్తం 43 మందికి రూ.51,57,450 చెక్కులు అందజేశారు. పెద్దగంజాంకు చెందిన విజయలక్ష్మికి రూ.87,226, సీతారామపురం గ్రామానికి చెందిన సంఘని నాగరాజుకు రూ.45, 000, కడవకుదురుకు చెందిన సురేష్ బాబుకు రూ.23. 841, నక్కలపాలెంకు చెందిన లక్ష్మి కాంతమ్మ రూ.1,61,000, ఇంకొల్లుకు చెందిన బత్తుల సుధారాణికి రూ. 81,192, రంగప్పనాయుడువారిపాలెంకు చెందిన వెంకటేశ్వరావుకు రూ. 2,50,000, కారంచేడుకు చెందిన కామేపల్లి ఆదిలక్ష్మికి రూ.3,80,816, చుండూరి శ్రావణికి రూ. 87,226, ఆనంద్ రాయ్ కి రూ.20,000, స్వర్ణకు చెందిన చెరుకూపల్లి వెంకటేశ్వర్లుకు రూ. 50, 895, కుంకలమర్రుకి చెందిన ఇళయరాజుకు రూ.43, 961, నాయుడువారి పాలెంకు చెందిన నాయుడు శివరాంకు రూ. 29, 153, స్వర్ణ గ్రామానికి చెందిన బాల మణికంఠుడుకి రూ.58, 250, చిమ్మిరిబండకు చెందిన కోటేశ్వరరావుకు రూ. 20, 0,000, బొంత సురేష్‌కు రూ.59, 500, కోనంకికి చెందిన ఉప్పలపాటి వెంకటేశ్వర్లుకు రూ.90,851, వలపర్లకు చెందిన షేక్ హజరత్ వలికి రూ. 69, 740, నారాయణమ్మకు రూ.20, 524, వాసుకి రూ.59, 307, షేక్ రేష్మకి రూ. 51, 309, షేక్ మస్తాన్ షరీఫ్‌కు రూ.48,907, మార్టూరుకు చెందిన కోటేశ్వరమ్మకు రూ.49,145, వల్లేపు దుర్గారావుకు రూ. 40, 000, షేక్ షాహినాకు రూ.35, 917, గురవయ్య కు రూ.35,000, మంజుల కిషోర్‌కు రూ.16,800, రాజుగారిపాలెంకు చెందిన శీలం శ్రీనివాసరావుకు రూ.35000, కొండపల్లి కోటమ్మకు రూ.20, 000, నాగజ్యోతి కి రూ.13,350, కనిగిరిలంకకు చెందిన పద్మావతికి రూ.43,159, పర్చూరుకు చెందిన అగ్నిగుండాల శ్రీలక్ష్మికి రూ.4,51,148, తోట దుర్గాదేవికి రూ.3,22,869, షేక్ ఫిరోజ్‌బాషాకు రూ.75, 232, వెంకటేశ్వరరావుకు రూ.74,687, బోదవాడకు చెందిన కోట పార్వతికి రూ.2, 50,000, వీరన్నపాలెంకు చెందిన కుమ్మరి భాగ్యరాజుకు రూ.1,00,000, ఆనంద్ కుమార్‌కు రూ. 15,800, చెరుకూరుకు చెందిన అన్నమ్మ రూ.54, 060, అడుసుమల్లికి చెందిన బెల్లా సురేష్‌కు రూ.41, 968, చింతపల్లి పాడుకు చెందిన వెంకటేశ్వర్లుకు రూ.75, 090, గన్నవరానికి చెందిన కుమార్ స్వామి కి రూ.41,250, యద్దనపూడి కి చెందిన కవల భారతీదేవి కి రూ.40,000, పూనూరుకు చెందిన బత్తుల సాంబయ్యకు రూ.35,100 చెక్కు అందజేశారు.


సహాయనిధి చెక్కులు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్


సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి - యద్దనపూడి

మండల పరిధిలోని అనంతవరం గ్రామ ప్రాథమిక పాఠశాల (ఎఎ)లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ అధ్యక్షురాలు తిరుపతి ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయుడు రవికుమార్, పాఠశాలలోని 3,4,5 తరగతుల విద్యార్థులను హెచ్ఇ స్కూల్‌లో విలీన నిర్ణయం గురించి వివరించారు. స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ సభ్యులు పాఠశాలల్లోని పిల్లలను వేరే పాఠశాలలో విలీనం చేయవద్దని ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించి సంతకాలు చేశారు. ఈ సమావేశంలో స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ వైస్ చైర్మన్ డి. చైతన్య, కమిటీ సభ్యులు నలమాల నాగ లక్ష్మి, మోటాని అనిత, సలూరి ఝాన్సీ రాణి, దమ్ము సలోమి, టి. ప్రభాకరరావు, టి. రవి, రత్న కుమారి, ఐదో వార్డు సభ్యుడు సుభాష్, ఎం. ప్రసాద్,అఖిల్, సుజాత, సంసోన్, సాగర్ పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆర్‌టిసి అధికారులు

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - పంగులూరు

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆర్‌టిసి అధికారులు శుక్రవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అద్దంకి ఆర్‌డిసి డిపో సిఐ ఎస్‌కె.మహబూబి మాట్లాడుతూ విద్యార్థులు క్షేమకరమైన ప్రయాణాలు పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రయాణికుల సంక్షేమం కోసం ఆర్‌టిసి అనేక పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చందలూరు గిరిజ, ఆర్‌టిసి డ్రైవర్లు సుధాకర్, రత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



గ్రాడ్యుయేషన్‌లో పాల్గొన్న విద్యార్థులు

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - రేపల్లె : రేపల్లె పట్టణంలోని మౌంట్‌ఫోర్ట్ స్కూల్‌లో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహిం చారు. ఈ వేడుకల్లో యుకెజి విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నారులు ప్రత్యేక దుస్తులు (రోబ్స్) ధరించడంతో అందరినీ ఆకట్టుకున్నారు. యుకెజి పూర్తి చేసుకున్న విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ కుమార్, వైస్ ప్రిన్సిపల్ చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యాయులు,ల్గొన్నారు.

పేర్లు నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి- కారంచేడు

గుర్తింపు కార్డుల మంజూరు కోసం రైతుల పేర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైనట్లు ఎఒ కె. సుధీర్ బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గుర్తింపు కార్డు కోసం రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకం, సెల్ ఫోన్ నెంబరుతో సమీప రైతు సేవా కేంద్రంలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. పేర్లు నమోదు చేయించుకొన్న రైతులకు ప్రత్యేక యూనిక్ నెంబర్లతో కూడిన గుర్తింపు కార్డులు ఇస్తారని తెలిపారు. ఈ గుర్తింపు ఉంటే పిఎం కిసాన్, అన్న దాత సుఖీ భవ పథకాలకు ఉపయోగంగా ఉంటుందన్నారు.

ఘనంగా ప్రారంభమైన క్విస్ ఫెస్ట్

- వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన విద్యార్థులు
- ఆకట్టుకున్న సాంస్కృతిక, సాంకేతిక ప్రదర్శనలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో నేషనల్ లెవెల్‌క్విస్ ఫెస్ట్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ క్విస్ ఫెస్ట్ లో వివిధ రాష్ట్రాలకు చెందిన వివిధ కాలేజీలు, యూనివర్సిటీలకు చెందిన 1200పైగా విద్యార్థులు పాల్గొనున్నట్లు క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్యిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థిని

శ్రీహరికోట సతీశ్ దావన్ స్పేస్ సెంటర్ రేంజ్ ఆపరేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ జి. గ్రహదొరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గ్రహదొరై మాట్లాడుతూ విద్యార్థులు గొప్పగా కలలు కని వాటిని సాకారం చేసుకోవాలన్నారు. ఇస్రోకి సంబంధించిన గొప్పతనాన్ని వివరిస్తూ రాకెట్ పనితీరు, టెక్నాలజీ తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సూర్య కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రకతికి మనం ఎప్పుడూ మంచి చేయాలన్నారు. అప్పుడు ప్రకతే మనల్ని కాపాడుతుందన్నారు. అందులో భాగంగానే రివైవ్, రీ యూజ్, రీ సైకిల్ అనే థీమ్ తో సస్టైనబులిటీ కాన్సెప్ట్‌ని ఎంచుకున్నట్లు చెప్పారు. వికసిత భారత్ దిశగా అడుగులు వేయాలని అన్నారు. గాయత్రి మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి విద్యార్థులు ఈసారి ఫెస్ట్ పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం క్రీడలను ప్రారంభించారు. గౌరవ వందనం స్వీకరించి, క్రీడా జ్యోతిని వెలిగించిన సూర్య కల్యాణ్ చక్రవర్తి షాట్ పుట్ విసిరి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్ఒఎస్ వైస్ ప్రెసిడెంట్ చంచుప్రసాద్, క్విస్ కళాశాల డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై వి. హనుమంతరావు, ఫార్మసీ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, క్విస్ ఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ సమీర్, కో కన్వీనర్ డాక్టర్ మౌళీ చంద్ర, హెచ్‌వోడీలు, డీన్ లు, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంకేతిక ప్రదర్శనలు

సస్టైనబులిటీ కాన్సెప్ట్ తో రివైవ్, రీ యూజ్, రీ సైకిల్ థీమ్ తో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు, పేపర్ ప్రజంటేషన్స్ ఆకట్టుకున్నాయి. థీమ్ ఎక్స్ పోలో కొత్త కొత్త ప్రాజెక్టులతో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. ఇక మొదటి రోజు నిర్వహించిన సాంస్కతికి కార్యక్రమాలు అందరినీ అలరించాయి. క్విస్ స్కూల్ విద్యార్థుల స్వాగత నత్యం, సంక్రాంతిని గుర్తు చేస్తూ క్విస్ ఫార్మసీ విద్యార్థులు చేసిన థీమ్ నత్యం అందరినీ ఆకట్టుకుంది.

ఖోఖో క్రీడాకారుడు శివారెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి - పంగులూరు

దేశరాజధాని ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన ఖోఖో మొట్ట మొదటి ప్రపంచ కప్ పోటీల్లో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న భారత్ పురుషుల జట్టులో ప్రధాన భూమిక పోషించిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు శివారెడ్డిని శాప్ ఛైర్మన్ రవి నాయుడు శుక్రవారం అభినందించారు. విజయవాడలోని శాప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రపంచ స్థాయికి ఎదిగిన శివారెడ్డిని, తోటి క్రీడాకారులను ఆయన అభినందించారు రాబోయే రోజుల్లో ఇలాంటి స్థాయికి చేరుకోవటానికి క్రీడాకారులు అందరికీ ఏ సమయంలోనైనా అందుబాటులో ఉండి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని రవినాయుడు తెలిపారు. అనంతరం రాష్ట్రంలోని 3 జిల్లాల ఖోఖో కార్యదర్శులకు ఆయన కతజ్ఞతలు తెలిపారు. 2023వ సంవత్సరంలో గోవాలో నిర్వహించిన 37వ జాతీయ క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్



శివారెడ్డిని అభినందిస్తున్న శాప్ చైర్మన్ రవి నాయుడు

రాష్ట్ర పురుషుల ఖోఖో జట్టు కాశ్య పతకం సాధించినట్లు తెలిపారు. పతకం సాధించినప్పుడు అప్పటి వైసిపి ప్రభుత్వం ఒక్కో క్రీడాకారుడికి మూడు లక్షల రూపాయలు చొప్పున నజరానా ప్రకటించినట్లు రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామరెడ్డి తెలిపారు. ఆ నజరానా ఇంతవరకూ కాలిన రూపం దాల్చలేదని తెలిపారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ విషయాన్ని తెలుసుకున్న శాప్ ఛైర్మన్ రవి నాయుడు చొరవ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి క్రీడాకారులకు రావలసిన నజరానాను వారికి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి పేద క్రీడాకారుడికి అండగా ఉంటున్న రవి నాయుడుకు రాష్ట్రంలోని 13 జిల్లాల సెక్రటరీలు , రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచుగరటయ్య, ప్రెసిడెంట్ టిఎస్ఆర్‌కె. ప్రసాద్, సౌత్‌జోన్ కమిటీ మెంబర్ ఎం. పుల్లారెడ్డి, కార్యదర్శి సీతారామరెడ్డి, ట్రెజరర్ గోవిందరాజులు, రాష్ట్ర రిఫరీ బోర్డ్ చైర్మన్ బాలాజీ, కన్వీనర్ ఎంవిఎస్.ప్రసాద్, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

శనగపంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

- తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలని రైతులకు సూచన



శనగ పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేతలు

ప్రజాశక్తి - పంగులూరు

శనగ పైరుకు వేరుకుళ్ళు, ఎండు తెగులు సోకిందని, వాటి నివారణకు రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని గుంటూరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ లామ్ ఫాం శాస్త్రవేత్తలు కోరారు. మండల పరిధిలోని చందలూరు గ్రామంలో రైతులు సాగుచేసిన శనగ పైరును తెగుళ్ల శాస్త్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మనోజ్ కుమార్, కీటక శాస్త్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. గోపాలస్వామి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ శనగపైరుకు వేరు కుళ్ళు ఎండు తెగులు సోకినట్లు తెలిపారు. తెగుళ్ల కారణంగా పైరు ఎండిపోతుందని తెలిపారు. ఈ తెగుళ్ళు గింజ తయారయ్యి గట్టిపడే దశలో ఆటంకంగా మారుతున్నాయని పేర్కొన్నారు. దీని నివారణకు 10 నుంచి 20 కిలోల ట్రైకోడెర్మ విరిడినీ, 100 కిలోల పశువుల ఎరువులో కలిపి 15 రోజులపాటు నీడలో ఉంచి, నీళ్ల చల్లుతూ ,బూజు పట్టే వరకూ ఉంచి తరువాత నేలలో వేసి కలియ దున్నాలన్నారు. శిలీంద్రాలు సహజంగానే భూమిలో ఉంటాయని ఇది మొక్కలు వేసినప్పుడు వేరు దగ్గరకు చేరి పోషకాలు తీసుకొని అభివద్ధి చెంది ఓ మొక్క నుండి మరొక మొక్కకు సోకుతుందన్నారు. తెగుళ్ళకు కారకమైన శిలీంద్రాన్ని ట్రైకోడెర్మ విరిడి తినేస్తుందని తెలిపారు. తద్వారా పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు తెలిపారు. రైతులు పచ్చి రొట్ట ఎరువులను సాగు చేసే శిలీంద్రాల నాశనం అవుతాయని తెలిపారు. పైరుకు భూమికి బలాన్ని చేకూరుస్తుందన్నారు. ఈ విధానాన్ని రైతులు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ సందేహాలను శాస్త్రవేత్తల దగ్గర నివత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ డి. సుబ్బారెడ్డి, రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, రైతులు పెంట్యాల రామలింగస్వామి, బెల్లంకొండ శ్రీధర్‌బాబు, మురకొండ సుబ్బారావు, ఎర్రమనేని శేషారావు ,చిట్టా బత్తిన సుబ్బారావు, పెంట్యాల రవీంద్రబాబు, పెంట్యాల మల్లికార్జునరావు, రావూరి సుబ్బారావు, నారాయణస్వామి పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న కళాశాల యాజమాన్యం

9న 5కె మారథాన్ రన్

ప్రజాశక్తి-టంగుటూరు

కేన్సర్, డ్రగ్స్ నియంత్రణపై యువతకు అవగాహన కల్పించేందుకు రైజ్ కష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్, టెకబుల్స్ వారి ఆధ్వర్యంలో ఈనెల 9న ఉదయం 6 గంటలకు 5కె మారథాన్ రన్ నిర్వహిస్తున్నట్లు రైజ్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు, భరత్, ప్రవళిక, టెకబుల్ సిఇఒ భాస్కర్‌రెడ్డి తెలిపారు. రైజ్ ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శిద్దా హనుమంతరావు మాట్లాడారు. ప్రతి వంద మందిలో ముగ్గురు కేన్సర్ వ్యాధి బారిన పడుతున్నట్లు సర్వే ద్వారా తెలుస్తుందన్నారు. యువత డ్రగ్సకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. వీటిపై అవగాహన కల్పించి యువతకు బంగారు భవిష్యత్తు అందించే దిశగా ఈ 5కె మారథాన్ రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టెక్ బుల్ పిఇఒ భాస్కర్ మాట్లాడుతూ 2 వేల మందితో 5కె మారదాస్ నిర్వహించేందుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తే రెండు వేలకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. రైజ్ కళాశాల ట్రెజరర్ శిద్ధా భరత్ మాట్లాడుతూ దరఖాస్తులు చేసుకున్న యువకులు మినీస్టేడియం వద్దకు ఆదివారం ఉదయం ఆరు గంటలకే చేరుకోవాలన్నారు. 5కె మారదాన్ రన్ అక్కడి నుంచి బయలుదేరి మిరియాల పాలెం సెంటర్ వద్ద యూటర్న్ తీసుకుని మళ్లీ మినీస్టేడియం వరకూ చేరుకుంటుందన్నారు. మారదాన్ రన్‌ను ఎస్‌పి దామోదర్ ప్రారంభిస్తారన్నారు. అనంతరం మినీస్టేడియంలో జరిగే సభలో బహుమతి ప్రదానం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్‌రావు, బిఎన్. విజయకుమార్, కలెక్టర్ తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో డైరక్టర్ ప్రవల్లిక పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- అద్దంకి

ఢిల్లీలో పార్లమెంట్ వద్ద ఉన్న రామ్ లీలా మైదానంలో ఈనెల 11న ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని ఎల్ఐసి ఎఒఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మరియు జిల్లా అధ్యక్షుడు ఆర్.రామకోటిరెడ్డి కోరారు. స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకోటి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఎల్ఐసిలో తెచ్చిన సంస్కరణలను వెనక్కు తీసు కోవాలన్నారు. పాలసీదారులపై జిఎస్‌టి ఎత్తివేయాలని కోరారు. ఏజెంట్లు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ లక్ష మంది ఎజెంట్ల తోఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి ఎస్‌కె.కాలే బాషా, బ్రాంచి గౌరవాధ్యక్షుడు బోడపాటి హనుమంతరావు, ఐసిఇయు బ్రాంచి కార్యదర్శి తోటకూర సత్యనారాయణ.వినీత్ ఏజెంట్లు కెవి. శ్రీను, వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాడి తెలిసిన 'డాక్టర్ ఉగ్ర'



కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఉగ్ర (ఫైల్)

ప్రజాశక్తి - కనిగిరి

పదవులతో ఆయనకు పని లేదు. అభివృద్ధి, సేవే ఆయన లక్ష్యం. ప్రజల నాడి తెలిసిన వైద్యుడు. పదేళ్లుగా నిలిచిన ప్రగతిని ఎంఎల్ఏగా ఎన్నికైన 9 నెలల్లోనే శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పరుగులు పెట్టిస్తున్నారు.

విద్య వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత

విద్య, వైద్య రంగాలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారు. రూ.20 కోట్ల నిధులతో వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పన, అదనపు గదుల నిర్మాణం పనులు వేగంగా చేయిస్తున్నారు. దాతల సహకారంతో వసతి గృహాల్లో కొన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేశారు. తన సొంత నిధులతో హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యం అందజేస్తున్నారు. కంచర్లవారిపల్లి ఉన్నత పాఠశాల్లో దాతల సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించారు. ఏపీ మోడల్ స్కూల్‌కు వెళ్లే రహదారికి తాత్కాలిక మరమ్మత్తులు చేయించి, సిసి రోడ్డు నిర్మాణానికి రూ.2కోట్ల నిధులు మంజూరు చేయించారు. ప్రభుత్వ వైద్యశాల్లో కంగారు యూనిట్ ఏర్పాటు చేసి కార్పొరేట్ తరహాలో వైద్య సేవలు అందేలా చేశారు.

వేగంగా ఓవి రోడ్డు, బైపాస్ రోడ్డు పనులు

ఓవి రోడ్డు, బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గంలో రూ.26కోట్ల నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు, బిటీ రోడ్లు నిర్మాణం చేపట్టారు. రూ.1.40కోట్లతో రోడ్ల ప్యాచ్‌వర్కులు చేయిస్తున్నారు. ఎక్స్‌ప్రెస్ హైవే పనులపై దృష్టి సారించారు.

సాగర్ జలాలు అందించేలా కృషి

సాగర్ జలాలు అందించే పైప్ లైన్ డాక్టర్ ఉగ్ర చొరవతో మరమ్మత్తులు చేస్తున్నారు. సాగర్ జలాలతో పాటు ట్యాంకర్ల ద్వారా వాడుక నీటిని సరఫరా చేస్తూ దాహార్తిని తీర్చుతున్నారు. నాగుల చెరువు, పెద్ద చెరువు తోపాటు చెరువుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశారు.

రూ.2.20 కోట్లతో గన్నవరం వంతెన నిర్మాణం

పదేళ్లుగా వెలిగండ్ల మండలం గన్నవరం వంతెన నిర్మాణం జరగక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉగ్ర చొరవతో రూ.2.20 కోట్లతో నిర్మాణ పనుల వేగం పెంచారు.

గొర్రెల పెంపకం దారులు హర్షం

పదేళ్ళ క్రితం గొర్రెల మండిని మంజూరు చేయించి నిర్మించగా ఆ తరువాత ప్రారంభానికి నోచుకోలేదు. డాక్టర్ ఉగ్ర చొరవ చూపి గొర్రెల మండి ఇటీవల ప్రారంభిం



చారు. మాంసం పరిశ్రమను ఇక్కడ స్థాపించేందుకు కృషి చేస్తున్నారు. దీంతో గొర్రెల పెంపకం దారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. కనిగిరి తహశీల్దారు కార్యాలయ ప్రాంగణం సమీపంలో రైతు మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టారు.

రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ మంజూరుకు కృషి

ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా వలసలు నివారించే ఉగ్ర నరసింహారెడ్డి చొరవ చూపారు. సిఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో రూ.130కోట్లతో రిలయన్స్ బయో గ్యాస్ యూనిట్ నిర్మించేందుకు మంజూరు చేయించారు.

హామీల అమలుకు కృషి

నియోజకవర్గం అభివృద్ధి చేసేందుకు ఎన్నికల్లో తాను ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు కృషి చేస్తున్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు, ఇంటింటికి కుళాయిల ద్వారా సాగర్ జలాలు అందించేం దుకు, ట్రిబుల్ ఐటీ కళాశాల నిర్మాణంకు, నిడ్, నడికుడి రైల్వే లైన్ పూర్తి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు.



విరాళం అందజేస్తున్న డాక్టర్ ఉగ్ర (ఫైల్)



గొర్రెల మండీ ప్రారంభిస్తున్న ఉగ్ర (ఫైల్)



మాట్లాడుతున్న టిడిపి మండల అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్లు

పాఠశాలకు మైకు బహూకరణ

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని కోవిలంపాడు పంచాయతీ శీలంవారి పల్లిలోని కదిరి వెంకటనరసయ్య, లక్ష్మమ్మ జెడ్‌పి ఉన్నత పాఠశాల ప్లస్ ప్రధానోపాధ్యాయులకు రూ.20వేల విలువైన మైక్, సౌండ్ బాక్స్‌ను గ్రామానికి చెందిన తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి షేక్ రజబ్‌భాష కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం అందించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య), ఎస్‌సి సెల్ చైర్మన్ ఎం మస్తానయ్య, ఎస్‌సి మాలకొండయ్య, కోయిలంపాడు అధ్యక్షులు షేక్ నాయబ్‌రసూల్, మోహన్‌రెడ్డి, బత్తుల వెంకటాద్రి, అట్టూరి రామకృష్ణంరాజు, కోనంగి వెంకటకొండయ్య, షేక్ రసూల్, అహమ్మద్ బాషా, పోలవరపు గురవయ్య, తలకట్ల ప్రేమరాజు, రసూల ఖాజావలి, షేక్ మహబూబ్‌బాషా, షేక్ ఖలీల్, తీకాసం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



పుట్టినరోజు వేడుకల్లో బూచేపల్లి వెంకాయమ్మ

వేడుకల్లో 'బూచేపల్లి'

ప్రజాశక్తి-తాళ్ళూరు

మండలంలోని శివరాంపురంలో వైసిపి నాయకులు ఆలోకం హరిబాబు కుమారుని పుట్టిన రోజు వేడుకల్లో జెడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్‌సిపి జిల్లా అధ్యక్షులు, శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. అనంతరం గ్రామంలోని ఉప్పుటూరి బ్రహ్మయ్య నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్‌రెడ్డి, గోళ్లపాటి మోషే, సర్పంచులు సంఘం మండల అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, నాయకులు ఐవి సుబ్బారెడ్డి, కటకం శ్రీనివాసరావు, పులి కృష్ణారెడ్డి, గుజ్జుల యోగిరెడ్డి పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులిస్తున్న ప్రిన్స్‌పల్ కె ధనుమని

జూనియర్ కాలేజీ వార్షికోత్సవం

ప్రజాశక్తి - దొనకొండ

స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ 42వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్స్‌పల్ కె ధనుమని మాట్లాడుతూ ప్రభుత్వ కాలేజీలో చదువుకునే విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులతో ముందుకు సాగాలని అన్నారు. రానున్న వార్షిక పరీక్షల్లో మంచి మార్కు లతో నూరుశాతం ఉత్తీర్ణత సాధించి కాలేజీకి, తల్లితండ్రు లకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కాలేజీ అభివృద్ధి కమిటీ చైర్మెన్ మాడిశెట్టి ప్రకాష్ ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకెండ్ ఇయర్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ.2వేలు, ద్వితీయ బహుమతి రూ.వెయ్యి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలనే సంకల్పంతో బంగారు బాల్యం కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా కలెక్టర్ తమీం అన్సారీయ ఆదేశాల మేరకు చేపట్టినట్లు వాగుమడుగు సర్పంచ్ బూదాల జోసెఫ్ కమలాకర్‌రావు అన్నారు. పంచాయతీలోని అంబాపురం హెచ్‌డి పాఠశాలలో బంగారు బాల్యంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు మంచి అలవాట్లు, సత్ప్రవర్తన కలిగి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సెల్ ఫోన్‌లకు, టీవీలకు దూరంగా ఉండాలని, ఉపాధ్యాయులు చెప్పిన బోధనతో పాటు ఇంటిదగ్గర చదువుకోవాలని సూచించారు.



మాట్లాడుతున్న సర్పంచ్ కమలాకర్‌రావు

కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘు, పంచాయతీ కార్యదర్శి ఎం నరసింహారావు, అంగన్‌వాడి కార్యకర్త సిహెచ్ సరళ, కనపర్తి గురవయ్య పాల్గొన్నారు.

ఘనంగా రమాభాయి అంబేద్కర్ జయంతి

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని తూర్పు వీరాయపాలెం పియుపి పాఠశాలలో డాక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సతీమణి రమాభాయ్ అంబేద్కర్ 127వ జయంతి ఉపాధ్యా యులు అట్లూరి రామారావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యులు వి రవిబాబు మాట్లాడు తూ ఒక వరుషుడు సమసమాజ నిర్మాణంలో ప్రథమ వ్యక్తిగా ఎదగాలంటే తల్లిదండ్రుల కన్న భార్య ప్రోత్సాహం ముఖ్యమని అన్నారు. ప్రపంచం లో నేడు గొప్పమేధావిగా కీర్తించబడుతున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వెనుక తన భార్య రమాభాయ్ అంబేద్కర్ ఉన్నారని, ఆమె త్యాగని రతిని కొనియాడారు. ఎఫ్ఏ 3 పరీక్షల్లో మంచి మార్కు లు సాధించిన విద్యార్థులకు ఎకెవిస్ చారిటేబుల్ ట్రస్ట్ ఎండ్లూరు వారు బహుమతులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఐ వెంకటేశ్వర్లు, సిహెచ్‌వి ఆంజనేయులు, బి శ్రీనివాసరావు, ఎం అశ్వనీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి - పామూరు

శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి కేక్ కట్ చేసి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారవనేని చంద్రశేఖర్‌కు తినిపించారు. శాసన సభ్యులు ఉగ్రనరసింహారెడ్డి సారథ్యంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో ఉగ్రసేన నాయకులు తుమ్మ కొండారెడ్డి, టిడిపి నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు, వరికూటి హనుమంత, చిరంజీవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉప్పుగళ్ల సురేష్, బిజెపి ఇన్చార్జి కొండిశెట్టి వెంకట రమణయ్య, చావా సుబ్బారావు,



చంద్రశేఖర్‌కు కేకు తినిపిస్తున్న జయరామిరెడ్డి

రెక్కల రమణారెడ్డి, యరసింగ్ రాయుడు, మల్లె రాహుల్ యాదవ్ పాల్గొన్నారు.



అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవ వేడుకలు హెచ్‌ఎం ఎస్ కిరణ్ కుమారి అధ్యక్షతన శుక్రవారం నిర్వహిం చారు. మాజీ జడ్‌పిటిసి వెలుగొండ వెంకటేశ్వర్‌రెడ్డి, కొత్తపల్లి మాజీ సర్పంచి గొర్రె సుబ్బారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్లు, ఇల్లూరి చిననాగిరెడ్డి, ఒడిసిన బాలిరెడ్డి, పాఠశాల వైస్ చైర్మన్ జయమ్మ హాజరై మాట్లాడారు. హెచ్‌ఎం ఎస్ కిరణ్ కుమారి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు సహాయం చేస్తున్నారని అభినందించారు. గ్రామస్తుల సహకారంతో ఆర్వో సిస్టంను రూ.50వేలతో బాగు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారావు, జనార్ధన్‌రెడ్డి, రెడ్డి నాయక్, మాలకొండయ్య, తిరుపతిరావు, గమ్మానియేలు, రంగయ్య, వెంకటేశ్వర్లు, సీతామహాలక్ష్మి, జీనత్ బేగం పాల్గొన్నారు.

అభివృద్ధికి మరో ముందడుగు

ప్రజాశక్తి-దర్శి



డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

రాష్ట్ర క్యాబినెట్‌లో అనేక కీలక నిర్ణయాలు ప్రకటించిం దని టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శుక్రవారం తెలి పారు. సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీశాఖ మాత్యులు నారా లోకేష్ బాబుతో సహ ప్రజల అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఎనిమిది నెలల కాలంలో మంత్రుల పని తీరుపై ర్యాంకులు ఇచ్చారంటే జవాబు దారితనం, పారదర్శకత ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు.

వాతావరణ మార్పులతో తగ్గిన దిగుబడి

- పెట్టుబడులు కూడా రాని వైనం
- ఆందోళనలో అపరాల రైతులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా అపరాల దిగుబడి తగ్గిపోతుంది. రబీ సీజన్ సాగుచేసిన అపరాల దిగుబడి ఆశించిన మేర రావడం లేదు. విత్తనాలు విత్తిన నాటి నుంచి పైరు ఏపుగా పెరిగింది. ప్రస్తుతం పంట పూత పిందె దశలో ఉంది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా పంట దిగుబడి తగ్గిపోతుందని రైతులు వాపోతున్నారు. గత పది రోజుల నుంచి ఎండలు విపరీతంగా కాస్తున్నాయి. దీంతో నేల పగుళ్లు రావడంతో భూమిలో తేమ శాతం తగ్గిపోతుంది. దీంతో కాయలు తయారు కాకుండానే చెట్లు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో సుమారు పదివేల ఎకరాలలో రైతులు మినుము, పెసర పంట రైతులు సాగు చేశారు. ప్రస్తుతం ముదురు దశలో ఉన్న పంటను రైతులు హార్వెస్టర్ల ద్వారా కోతలు చేపట్టారు. అయితే ఎకరాకు మూడు, నాలుగు బస్తాలకు మించి దిగుబడి రావడం లేదని రైతులు చెబుతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన ఖర్చులు కూడా దక్కే పరిస్థితి కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాల కొనుగోలు, గడ్డి మందు, పురుగుమందుల పిచికారీ, హార్వెస్టర్ల ద్వారా కోత కోసే వరకూ ఎకరానికి సుమారు రూ. 20 నుంచి 25 వేల మేర పెట్టుబడి పెట్టినట్లు రైతులు చెబుతున్నారు. మూడు క్వింటాళ్ల మించి దిగుబడి రావడం లేదని వాపోతున్నారు. ఇలాగైతే పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తునర్నారు.



బెట్టకు వచ్చి ఎండిపోతున్న మినుము పైరు

క్వింటా ధర రూ.7 వేలే...

విత్తనాలు కొనుగోలు సమయంలో మినుములు, పెసరలు క్వింటా పదివేల రూ.10 నుంచి 12 వంతున రైతులు కొనుగోలు చేశారు. తీర పంట దిగుబడి చేతికొచ్చిన తర్వాత క్వింటా రూ.7 వేలకు మించి పలకడం లేదని రైతులు వాపోతున్నారు. ఆసల్యంగా సాగు చేసిన పైరు ప్రస్తుతం పూత పిందే దశలో ఉంది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కారణంగా పొలాలు బెట్టకు వస్తే లేత దశలో ఉన్న పైరు గింజ పాలు పోసుకోకుండానే తొలగించగా మారి దిగుబడును తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధిక వర్షాలకు దెబ్బతిన్న ఖరీఫ్ పంటలు

ఖరీఫ్ సీజన్‌లో వరి నాట్లు పూర్తికాగానే కురిసిన అధిక వర్షాలకు నీరు రోజుల తరబడి పొలాల్లోనే నిల్వ ఉండటంతో వరి పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మళీల సాగు చేయడానికి కూడా అవకాశం లేకపోవడంతో అనేకమంది రైతులు ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగును వదిలేశారు. రబీ సీజన్‌లో ముందుగానే అపరాలు సాగు చేశారు.అపరాల సాగు కూడా ఆశించిన స్థాయిలో లేదు. దీంతో పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. ఖరీఫ్‌లో అధిక వర్షాల కారణంగా, రబీలో వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా రెండు సార్లు పంటలు నష్టపోయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భట్టిప్రోలు,అద్దేపల్లి, కనగాల గూడవల్లి, పాంచాలవరం, గోవాడ గ్రామాల్లో ఖరీఫ్ పంటలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం అపరాల పరిస్థితి కూడా ఆశా జనకంగా లేదని రైతులు చెబుతున్నారు.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

150 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి వేటపాలెం

ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అపోలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవికిరణ్ తెలిపారు మండల పరిధిలోని సర్వోదయకాలనీ జీడిబట్టీల వద్ద శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపోలో హాస్పిటల్ అతి తక్కువ ధరలతో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. చీరాల అపోలో హాస్పిటల్‌లో అధునాతన మౌలిక సదుపాయాలతో 24/7 క్రిటికల్ కేర్ ట్రామా కేర్ సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. చీరాల ప్రాంత ప్రజలు ఇకపై అత్యవసర వైద్య సేవలకు గుంటూరు, విజయవాడ లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో 150 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వైద్యశిబిరంలో ఆర్థోపెడిక్స్ వైద్యులు డాక్టర్ రంగనాథ్, దంత వైద్యులు డాక్టర్ సజ్జ,గైనకాలాజి డాక్టర్ కావ్యారెడ్డి వాసవీ క్లబ్ ప్రతినిధులు గట్టా రమేష్, శ్రీరాం బాబ్జి ప్రెసిడెంట్ సాతులూరి రమేష్, రోటరీ క్లబ్ గవర్నర్ గాయత్రి, సుజాత,. సురేష్ పొన్నూరి రమేష్, పేర్ల నాని, ఊటూకూరి శ్రీను , పి.నారాయణ , కె.రామలింగేశ్వరావు నూకల సీత పాల్గొన్నారు

మహిళకు రక్తదానం

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకిలోని కాకానిపాలెంకు చెందిన సందిరెడ్డి హనుమయమ్మ (85) రక్తహీనతతో బాధపడుతోంది. ఆమెకు అత్యవసరంగా బి. పాజిటివ్ రక్తం ఎక్కించాలని వైద్యులు తెలిపారు. దీంతో బాధితురాలి కుటుంబ సభ్యులు రోటరీ క్లబ్ ప్రతినిధులను సంప్రదించారు. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్ కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, ఏజీపీ వై.రమేష్ బాబు పాల్గొన్నారు.

అందుబాటులో 'గుండె' ఇంజక్షన్

ప్రజాశక్తి- వేమూరు

గుండె నొప్పి, ఛాతీ నొప్పి సంభవించి వైద్య చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా రూ.29వేల విలువైన ఇంజక్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వేమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సయ్యద్ జరీనా పర్వీన్ తెలిపారు. ఇంజక్షన్‌పై అవగాహన కల్పిస్తూ శుక్రవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జరీనా పర్వీన్ మాట్లాడుతూ గుండె జబ్బుకు ముందుగా కొన్ని లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. గుండె దడ, ఎడమ భుజం నొప్పి, చాతినొప్పి, కళ్ళు తిరగటం, స్పృహ కోల్పోవడం, ఎక్కువగా చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆవ్యక్తిని సమీపంలోని వైద్యశాలకు తరలించాలన్నారు. అక్కడి వైద్యులు పరీక్షించి ఇసిజి తీసి రిపోర్టును ప్రభుత్వం రూపొందించిన స్టెమి యాప్‌లో అప్‌లోడ్ చేస్తారని తెలిపారు. యాప్‌లో పొందుపరిచిన విషయాన్ని (కార్డియాలజిస్ట్) స్పెషలిస్టులు పరిశీలన చేస్తారనని తెలిపారు. వారి సూచనల మేరకు వైద్యం అందిచనున్నటు తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇంజక్షన్‌ను గంటలోపు రోగికి ఇచ్చి అక్కడనుండి 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఉన్నత వైద్యశాలకు తరలిస్తారని ఆమె వివరించారు. గుండెకు రక్తం సరఫరా అయ్యే ఒక ప్రధాన ధమని నిలిచిపోతుందన్నారు. ఆ సమయంలో ఇంజక్షన్ ఇస్తే మెరుగైన వైద్య చికిత్స అందించేంత వరకూ దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పాతి మున్నీసా , డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని , డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మురళి కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైద్యులు, వైద్యసిబ్బంది



హాసిని ని ఆశీర్వదిస్తున్న అశోక్‌బాబు

చిన్నారికి ఆశీర్వాదం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలు మండలం, సూరేపల్లి పంచాయతీ పరిధిలోని తాతావారి పాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు వాకా అంకబాబు–శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె వాకా హాసిని ఓణీల వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో వైసిపి వేమూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు పాల్గొని చిన్నారి హాసిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పడమటి శ్రీనివాసరావు, సిరాజుద్దీన్, మద్దుల గిరిధర్, వేల్పూరి నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, కిరణ్,.వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రమాభాయి అంబేద్కర్‌కు నివాళి

ప్రజాశక్తి-అద్దంకి

రమాభాయి అంబేద్కర్ జయంతిని ఏపీ ఎస్సీ,ఎస్టీ, బీసీ అండ్ మైనారిటీస్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్థానిక బంగ్లా రోడ్‌లో నున్న అంబేద్కర్ విగ్రహం వద్ద రమాబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రమాబాయి నేటి మహిళలకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు, విశ్రాంత ఆర్‌టిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వసుమర్తి చిన్నకోటయ్య, అద్దంకి నియోజక ొవర్గ అధ్యక్షుడు షేక్ మస్తాన్, చారిత్రక పరిశోధకులు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, ఐక్యవేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, సభ్యుడు సయ్యద్ హుస్సేన్, ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి జ్యోతి శ్రీమన్నారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు అంకం నాగరాజు, కురుగంటి శోభన్‌బాబు, జనరాజుపల్లి ప్రభాకరరావు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

మహిళకు గాయాలు

ప్రజాశక్తి -మార్టూరు రూరల్

రహదారి దాటుతున్న మహిళను టాటాఏస్ వాహనం ఢీకొన్న ఘటనలో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మార్టూరు సమీపంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. హైవే పెట్రోలింగ్ సిబ్బంది నాయక్ కథనం ప్రకారం... బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన కె.శ్యామల జొన్నతాళి వద్ద పొగాకు కూలి పనికి ఆటోలో వెళ్లింది. తిరిగి వస్తూ ఏలూరి క్యాంప్ ఆఫీస్ వద్ద మార్టూరు వెళ్లడానికి రహదారి దాటుతుండగా కొల్లిపర నుంచి దర్శికి అరటికాయ లోడుతో వెళ్తున్న టాటా ఏస్ వాహనం ఢీకొంది. దీంతో శ్యామలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని హైవే అంబులెన్స్‌లో మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో గుంటూరు సర్వజన సమగ్ర వైద్యశాలకు తరలించారు. ఈ ఘనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ పూరిఇల్లు దగ్ధమైంది. ఈ ఘటన మండల పరిధిలోని వెల్లటూరు గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... వెల్లటూరు గ్రామానికి చెందిన లుక్కా సీతారామయ్య ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక కేంద్ర సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇంట్లోని సామగ్రి మొత్తం కాలి బూడిదయ్యింది. బాధిత కుటుంబం ఒంటిమీద దస్తులతో మిగిలారు. ఈ ఘటనలో ఐదు లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు. విఆర్‌ఒ శివరామకృష్ణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అధికారులకు సమాచారం అందించారు.

సైకిల్ స్టాండ్ షెడ్ ప్రారంభం

ప్రజాశక్తి- భట్టిప్రోలు

మండల పరిధిలోని పల్లెకోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించబడిన సైకిల్ స్టాండ్‌షెడ్‌ను ఎంపీపీ డివిజలలిత కుమారి, జడ్‌పిటిసి ఉదయభాస్కర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 2.60 లక్షల నిర్మించిన సైకిల్ స్టాండ్ షెడ్ విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మునియ్య, నాగమల్లేశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలపై అధికారుల విచారణ

ప్రజాశక్తి -కారంచేడు

మండల పరిధిలోని కుంకలమర్రు గ్రామంలోనున్న ఆరో ప్లాంట్ విద్యుత్ బిల్లులపై అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చీరాల ఆర్‌డిఓ చంద్రశేఖర్ నాయుడ , ఆర్‌డబ్ల్యుఎస్ సూపరి ంటెండెంట్ ఇంజినీరు థామస్, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ప్రభాకర్ రావు , ఎంపిడిఓ నేతాజీ విచారణ జరిపారు. ఆర్‌ఓ ప్లాంట్‌కు సంబంధించిన విద్యుత్ బిల్లుల్లో అవకతవకలు జరిగినట్లుగా వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ విచారణ జరిపినట్లు తెలిసింది. నివేదిక ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు విచారణ అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

ఆర్‌టిసి డిఎం బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - రేపల్లె

రేపల్లె ఆర్‌టిసి డిపో మేనేజరుగా ఎన్.సునీల్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎన్‌టిఆర్ జిల్లా ఆర్‌టిసి డిపోలో డిపిటిఒ గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ డిపోలోని సమస్యలను, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్‌ను ఆర్‌టిసి యూనియన్ నాయకులు ఉద్యోగులు, సిబ్బంది అభినందించారు.

సమాన అవకాశాలతో అభివృద్ధి సాధ్యం

- కలెక్టర్ తమీమ్ అన్సారియా - సుగమ్య భారత్ యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమాజంలోని వికలాంగులకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే అభివృద్ధి సాధ్య మని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. జిల్లా వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సుగమ్య భారత్ యాత్రను శుక్రవారం ప్రకాశం భవనం వద్ద కలెక్టర్ తో పాటు రాష్ట్ర వికలాంగుల శాఖ డైరెక్టర్ రవి ప్రకాష్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్-2 యాప్‌ను తీసుకువచ్చిందన్నారు. పని ప్రదేశాలు, ఇతర ప్రాంతాల్లో వారికి ఎదురవుతున్న సమస్యలను ఇందులో అప్ లోడ్ చేస్తే వాటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని చెప్పారు. రాష్ట్ర వికలాంగులు, వయోవృద్ధుల శాఖ డైరెక్టర్ రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ వికలాంగులకు అవరోధ రహిత మార్గం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ సుగమ్య భారత్ యాత్ర నిర్వహిస్తున్నా మన్నారు. వికలాంగులకు సమాజంలో ఎదురవుతున్న అవరోధాలను తొలగించి వారికి కూడా అన్నింటా సమాన అవకాశాలు కల్పించడంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ విషయమై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో రాష్ట్రస్థాయి సుగమ్య భారత్ యాత్రను ఒంగోలులో నిర్వహిస్తున్నామన్నారు. ర్యాలీలో జిల్లా వికలాంగులు, వయోవృద్ధుల శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన, జిల్లా పంచాయతీ అధికారి జి.వెంకట నాయుడు, జెడ్పీ సిఇఒ బి చిరంజీవి, ఆర్ అండ్ బి ఎస్ఈ దేవానంద్, డిఎం,హెచ్ఒ డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, మైనార్టీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధనలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. రవికుమార్, డిఎస్ఒ పద్మశ్రీ, డిసిహెచ్ఎస్ సూరిబాబు, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఉపేంద్ర కుమార్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్, ఇతర అధికారులు, వికలాంగులు పాల్గొన్నారు.



సుగమ్య భారత్ యాత్రలో పాల్గొన్న వికలాంగులు

మార్చి 24, 25 తేదీల్లో బ్యాంకర్ల సమ్మె

డిమాండ్ల పరిష్కారం కోసం దశలవారీ ఆందోళన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఐదు రోజుల వారపు పని దినాలు, పనితీరు ఆధారిత ప్రోత్సాహకం ఇతర డిమాండ్లతో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్ బియు) రెండు రోజుల (మార్చి 24, 25) దేశవ్యాప్త బ్యాంకు సమ్మెను ప్రకటించింది. శుక్రవారం నాడు ఆ యూనియన్ రాష్ట్ర నాయకులు రాజేష్ ఖన్నా మాట్లాడుతూ గతంలో కేంద్రం ఇండియన్ బ్యాంకర్స్ అసోసియేషన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం వారంలో ఐదు రోజులు పని దినాలు అమలుతో పాటు, అన్ని కేడర్లలో తగినంత నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అన్ని కేడర్లలో తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగించే విధానాలు ఉపసంహరించాలని కోరారు. ఉద్యోగులు మరియు అధికారుల మధ్య విభజన మరియు వివక్షను సృష్టించే మరియు ప్రభుత్వ రంగ బ్యాంకు స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే విధానాలు ఉపసంహరించుకోవాలన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ డైరెక్టర్ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ వద్ద పెండింగ్‌లో ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పథకం తరహాలో గ్రాట్యుటీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచడంతో పాటు ఆదాయపు పన్ను మినహాయింపు కూడా కల్పించేందుకు గ్రాట్యుటీ చట్టాన్ని సవరించాలని చెప్పారు. బ్యాంకింగ్ రంగాన్ని సేవా రంగంగా పరిగణించాలని సూచించారు. కారుణ్య నియామకాలపై, షరతులు సడలించి నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ కమిటీలో బ్యాంకు అధికారులు, సిబ్బందికి ప్రాతినిధ్యం కల్పించే విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిబ్బంది పని ఒత్తిడి తగ్గించేందుకు తదనగుణంగా రెగ్యులర్ సిబ్బందిని నియమించాలని సూచించారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం దశలవారీ ఆందోళన కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం దిగిరాని పక్షాన మార్చి 24, 25 తేదీల్లో దేశవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు.